# నేరాల నియంత్రణకు కృషి చేయాలి: సీపీ

ఎల్బీనగర్: నేరాల నియంత్రణకు పోలీసులు కృషిచేయాలని రాచకొండ కమిషనర్ తరుణ్‌జోషి సూచించారు. ఎల్బీనగర్ జోన్ సిబ్బందితో బుధవారం కామినేని ఆడిటోరియంలో నేర సమీక్ష సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. నేరాలను నియంత్రించేందుకు ఎస్‌హెచ్‌వోలు ప్రయత్నించాలన్నారు. నేరస్థుల విషయంలో కఠినంగా వ్యవహరించాలన్నారు ఎల్బీనగర్ పరిధిలోని వివిధ స్టేషన్లలో కేసుల వివరాలు తెలుసుకున్నారు. స్టేషన్లకు వచ్చే బాధితులతో స్నేహపూర్వకంగా వ్యవహరించాలని సూచించారు.



మాట్లాడుతున్న తరుణ్‌జోషి, చిత్రంలో డీసీపీ ప్రవీణ్

# నేరస్తుల పట్ల కఠినంగా వ్యవహరించాలి

# రాచకొండ కమిషనర్ తరుణ్ జోషి



**తెలుగునాడు, ఎల్ బి నగర్ :** రాచకొండ కమిషనర్ తరుణ్ జోషి ఐ.పి.ఎస్ ఎల్బీనగర్ జోన్ డీసీపీ, ఎల్బీనగర్ ఏసిపి, ఇన్స్పెక్టర్లతో ఈ రోజు క్రైమ్ రివ్యూ మీటింగ్ కామినేని హాస్పిటల్ ఆడిటోరియంలో నిర్వహించారు. ఈ సమావేశంలో ఎల్బీనగర్ జోన్ లోని వివిధ స్టేషన్లలో నమోదైన పోక్సో కేసులు, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు, పెండింగ్ గ్రేవ్ కేసుల విచారణ, మరియు ఇతర కేసుల విచారణ పురోగతి మీద సమీక్ష నిర్వహించారు.

ఈ సమావేశంలో కమిషనర్ మాట్లాడుతూ .. ఎల్బీనగర్ జోన్ పరిధిలో జరిగే నేరాలను అదుపులో ఉంచాలని, నేర నియంత్రణకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని, ఫిర్యాదు చేయడానికి వచ్చే బాధితులతో స్నేహపూర్వకంగా వ్యవహరించాలని, వారి బాధలను ఓపికగా విని తగిన న్యాయం చేయాలని సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో ఎల్బీనగర్ జోన్ లోని ఆయా స్టేషన్ల సిబ్బంది యొక్క పనితీరు గురించి తెలుసుకున్నారు. వృద్ధులు, మహిళల పట్ల నేరాలకు పాల్పడే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని ఆదేశించారు, వారి ఫిర్యాదులకు తక్షణమే స్పందించి సత్వర న్యాయం చేకూర్చాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎల్బీ నగర్ డీసీపీ ప్రవీణ్ కుమార్ ఐపిఎస్, ఏసిపిలు మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.


తెలుగునాడు దిన పత్రిక
telugunadu.in
04 April 2024
Telugunadu Newspaper |


# వృద్ధులు, మహిళల ఫిర్యాదులపై

# నిర్లక్ష్యం వద్దు

## సిపి తరుణ్ జోషి రాచకొండ కమిషనరేట్ పరిధిలో ఉన్నతాధికారులతో రివ్యూ

**విశాలభారతి, హైదరాబాద్:**

వృద్ధులు, మహిళలపై జరిగే నేరాలను అధికారులు నిర్లక్ష్యం చేయవద్దని, వారి ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలని రాచకొండ సిపి తరుణ్ జోషి అన్నారు. రాచకొండ కమిషనర్ తరుణ్ జోషి ఐ.పి.ఎస్ ఎల్బీనగర్ జోన్ డీసీపీ, ఎల్బీనగర్ ఏసిపి, ఇన్స్పెక్టర్లతో బుధవారం క్రైమ్ రివ్యూ మీటింగ్ కామినేని హాస్పిటల్ ఆడిటోరియంలో నిర్వహించారు. ఈ సమావేశంలో ఎల్బీనగర్ జోన్ లోని వివిధ స్టేషన్లలో నమోదైన పోక్సో కేసులు, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు, పెండింగ్ గ్రేవ్ కేసుల విచారణ, ఇతర కేసుల విచారణ పురోగతి మీద సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో కమిషనర్ మాట్లాడుతూ .. ఎల్బీనగర్ జోన్ పరిధిలో జరిగే నేరాలను అదుపులో ఉంచాలని, నేర నియంత్రణకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని, ఫిర్యాదు చేయడానికి వచ్చే బాధితులతో స్నేహపూర్వకంగా వ్యవహరించాలని, వారి బాధలను ఓపికగా విని తగిన న్యాయం చేయాలని సూచించారు. ఎల్బీనగర్ జోన్ లోని ఆయా స్టేషన్ల సిబ్బంది పనితీరు గురించి తెలుసుకున్నారు.



వృద్ధులు, మహిళల పట్ల నేరాలకు పాల్పడే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని ఆదేశించారు, వారి ఫిర్యాదులకు తక్షణమే స్పందించి సత్వర న్యాయం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎల్బీ నగర్ డీసీపీ ప్రవీణ్ కుమార్ ఐపిఎస్, ఏసిపిలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# నేరస్థుల పట్ల కఠినంగా వ్యవహరించాలి

## రాచకొండ కమిషనర్ తరుణ్‌జోషి



**మనతెలంగాణ/ఎల్బీనగర్:** నేరస్థుల పట్ల కఠినంగా వ్యవహరించాలి రాచకొండ కమిషనర్ తరుణ్‌జోషి అన్నారు. ఎల్బీనగర్ కామినేని అడిటోరియంలో ఎల్బీనగర్ జోన్ డీసీపీ, ఏసీపీలు, ఇన్‌స్పెక్టర్లులతో రోజు క్రైమ్ మీటింగ్ బుధవారం నిర్వహించారు. ఎల్బీనగర్ జోన్‌లో వివిధ స్టేషన్‌లో నమోదైన ఫోక్సో కేసులు, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు, పెండింగ్ గ్రీవ్ కేసులు విచారణ, ఇతర కేసులు విచారణ పురోగతి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తరుణ్ జోషి మాట్లాడుతూ జరిగే నేరాల ను అదుపులో ఉంచాలని,నేర నియంత్రణకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని, ఫిర్యాదు చేయడానికి వచ్చే భాదితులతో స్నేహ పూర్వకంగా వ్యవహరించాలని, వారి బాధలను ఓపికగా విని తగిన న్యాయం చేయాలని సూచించారు. ఆయా స్టేషన్లు సిబ్బంది యొక్క పనితీరు గురించి తెలుసుకున్నారు. వృద్ధులు, మహిళల పట్ల నేరాలకు పాల్పడే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని ఆదేశించారు.వారి ఫిర్యాదులకు తక్షణమే స్పందించి సత్వర న్యాయం చేకూర్చలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎల్బీనగర్ డీసీపీ ప్రవీణ్ కూమార్,ఎల్బీనగర్, వనస్థలిపురం ఏసీపీలు కృష్ణయ్య, కాశి రెడ్డి, ఆయా స్టేషన్ల ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు.



క్రైమ్ రివ్యూ సమావేశంలో మాట్లాడుతున్న రాచకొండ సీపీ తరుణ్ జోషి

# నేరస్తుల పట్ల కఠినంగా వ్యవహరించాలి

- రాచకొండ సీపీ తరుణ్ జోషి

నాగోల్,ఏప్రిల్3(ప్రభన్యూస్): రాచకొండ కమిషనర్ తరుణ్ జోషి ఎల్బీనగర్ జోన్ డీసీపీ, ఎల్బీనగర్ ఏసిపి, ఇన్స్పెక్టర్లతో బుధవారం క్రైమ్ రివ్యూ మీటింగ్ కామినేని హాస్పిటల్ ఆడిటోరియంలో నిర్వహించారు. ఈ సమావేశంలో ఎల్బీనగర్ జోన్‌లోని వివిధ స్టేషన్లలో నమోదైన పోక్సో కేసులు, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు, పెండింగ్ గ్రేవ్ కేసుల విచారణ, ఇతర కేసుల విచారణ పురోగతి మీద సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో సీపీ మాట్లాడుతూ.. ఎల్బీనగర్ జోన్ పరిధిలో జరిగే నేరాలను అదుపులో ఉంచాలని, నేర నియంత్రణకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని, ఫిర్యాదు చేయడానికి వచ్చే బాధితులతో స్నేహపూర్వకంగా వ్యవహరించాలని, వారి బాధలను ఓపికగా విని తగిన న్యాయం చేయాలని సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో ఎల్బీనగర్ జోన్‌లోని ఆయా స్టేషన్ల సిబ్బంది యొక్క పనితీరు గురించి తెలుసుకున్నారు. వృద్ధులు, మహిళల పట్ల నేరాలకు పాల్పడే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని ఆదేశించారు, వారి ఫిర్యాదులకు తక్షణమే స్పందించి సత్వర న్యాయం చేకూర్చాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఎల్బీనగర్ డీసీపీ ప్రవీణ్ కుమార్, ఏసిపిలు ఇతర అధికారులు పాల్గొన్నారు.